విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బుధవారం 04, సెప్టెంబరు -2024 4 పేజీలు

పాముకాటుతో యువకుని మృతి..అనాధలైన పిల్లలు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం అల్లి మడుగు సంఘం గిరిజన కాలనీలో సోమవారం రాత్రి పాము కాటుకు గురై బచ్చుశంకర్ (35) మృతిచెందాడు. మృతునికి భార్య, ఆరు, నాలుగు సంవత్సరాల వయస్సుగల ఇద్దరు పిల్లలున్నారు. నిరుపేద గిరిజనులైన వీరు పరిసర గ్రామాలలో తిరిగి పినాయిల్, చీపురు కట్టలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో భార్య ఇద్దరు పిల్లలు అనాధలుగా మిగిలారు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో బిట్రగుంట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెక్కాడితేకానీ డొక్కాడని గిరిజన కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రజాప్రతినిధులు అధికారులకు కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వరదబాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంకండి- కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారీవర్షాలకువరద ముంపుకు గురైన విజయవాడ వరదబాధితులను ఆదుకోవడంలో నెల్లూరు ప్రజలు భాగస్వామ్యులు కావాలని, మౌలిక సదుపాయాలను కల్పించడంలో తమసౌహార్ద్రతను చూపాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. విజయవాడ వరదబాధితుల సహాయార్థం 55వేల అల్పాహార ప్యాకెట్లను నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి ప్రత్యేకవాహనాల్లో మంగళవారం తెల్లవారజామున తరలించారు. విజయవాడ బయలుదేరిన 9 వాహనాలకు కమిషనర్ జెండా ఊపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, పురపాలక శాఖమంత్రి నారాయణల ఆదేశాలమేరకు వరద సహాయక చర్యల్లో భాగంగా భోజన ప్యాకెట్లను సిద్ధం చేసితరలిస్తున్నామని తెలిపారు. సహాయక చర్యలను చేపట్టేందుకు గత రాత్రి అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన యాక్షన్ ప్లాన్ అమలు చేశామని తెలిపారు. హెూటల్స్ అసోషియేషన్లు,కేటరింగ్ బృందాలు సహకారంతో లక్షమందికి మధ్యాహ్నం,రాత్రి భోజనాలను సిద్ధం చేసి తరలించనున్నామని కమిషనర్వెల్లడించారు. వరద బాధి తుల సహాయార్థం నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నామని, సర్వం కోల్పోయిన వారినిఆదుకునేందుకు దుస్తులు,ఇతర సామగ్రి అందించి తోడ్పడాలని కమిషనర్సూచించారు. విపత్తు నష్టనివారణచర్యలలోభాగంగా ప్రభుత్వ కార్యాచరణతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవశ్యమన్నారు. స్వచ్ఛంద సంస్థలు, వస్త్రాల అసోసియేషన్లు, వ్యాపార సంస్థలు,ఇతర విభాగాల దాతలు స్పం దించి తమఉదారతను చాటు కోవాలని కమి షనర్ కోరారు. ఈ కార్య క్రమంలో అదనపు కమి షనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్ను డు, ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్‌కుమార్, ఈ.ఈ. సంజయ్, చంద్ర య్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీప్లానర్ దేవీకుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రాజేశ్వరి, రెవెన్యూఇన్స్పెక్టర్లు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం బడిభోజనంలో పౌష్టికాహారం

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో డొక్కాసీతమ్మ మధ్యాహ్న బడిభోజనం పాఠశాల విద్యార్థులకురుచిగాసూచిగాఆహారాన్నిఅందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడిభోజనం కార్యక్రమం అమలుపై మండల విద్యాశాఖఅధికారులు,పాఠశాల తల్లుల కమిటీ చైర్పర్సన్లు, కుకింగ్ ఏజెన్సీలకు మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో 2వేల570 పాఠశాలల్లో 1లక్ష 66వేల 56 మంది విద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకుంటున్నారన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల హాజరశాతాన్ని పెంచాలన్నారు. జిల్లాలో స్థానిక పరిస్థితులను బట్టి పాఠశాలల్లో విద్యార్థులకు ఆహారమెనూలో మార్పులు చేయాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులు కోరిన విధంగా మధ్యాహ్నం బడి భోజనంలో మార్పులు చేయాలన్నారు.పాఠశాలలలో విద్యార్థులు ఇష్టంగా తినే ఆహారాన్ని అందించడానికి అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. పాఠశాల తల్లుల కమిటీ చైర్ పర్సన్‌లు పాఠశాలల వాతావరణంలో మార్పులు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

కడదేవి కాలువ పూడికతీత పనులుప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు:విడవలూరుమండల పరిధిలోని వీరారెడ్డి పాలెంలోకడదేవి కాలువ పూడికతీత పనులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకాలువ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. అయితే ప్రభుత్వం తరఫున పూడిక తీసే పనులు ఆలస్యం వలన రైతులు ఇబ్బందులు పడతారని తానే ఈనిర్ణయం తీసుకున్నానని ఆమె తెలిపారు రాబోయే రోజులు రైతుల కొరకు ఇలాంటి పనులు ఎన్నో చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి మాతూరు శ్రీనివాసులు రెడ్డి పాశం శ్రీహరి రెడ్డి ఓగు నాగేశ్వరరావు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

6వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య పిలుపు

విశాలాంధ్రబ్యూరనెల్లూరు:నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిం చాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని సిపిఐ దేశవ్యాప్తంగాఆందోళనకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఈ నెల 6తేదీ నెల్లూరులో సిపిఐ నెల్లూరుజిల్లా సమితి ఆధ్వ ర్యంలో జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. సోమవారంనెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ధరలను అదుపు చేస్తామని 2014లోని చెప్పిన బిజెపి అధికారం చేపట్టి 10 సంవత్సరాలైనా ధరల్లో రోజురోజుకు పెంచుకుంటూ పోతుందే కదా అని ధరలు 7తగ్గినది ఏ రోజు లేదని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటికి ఉండే ధరలకు నేటికీ దాదాపుగా 200 శాతం ధరలు అన్ని పెరిగిపోయాయి అని ఆయన ఆరోపించారు బిజెపి అధికారం చేపట్టే నాటికి భారత దేశ ద్రవయోల్బణం8-9 మధ్య ఉంటే నేడు అది 3-4 కు పడిపోయింది. దీనితో దేశంలో జన జీవనాన్ని చేస్తున్న అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఆరో తేదీ వరకు నిరసన కార్యక్రమాలను చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఇప్పటికే జిల్లాలోని పలు నియోజకవర్గాలలో నిరసన తెలియజేస్తూ కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియ జేశారు. అందులో భాగంగానే ఈనెల ఆరవ తేదీ నాడు నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నుండి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కావున జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలుఈనిరసనకార్యక్రమంలోపాల్గొనిజయప్రదంచేయాలని అంకయ్యపిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి మాలకొండయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, నందిపోగు రమణయ్య, మున్వర్, ఏఐవై ఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి,శ్రీ అంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని మద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ సుబ్రమణ్యం స్వామికి, శ్రీ ఆంజనేయ స్వామికి ఉదయం ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు అలయ ప్రధాన అర్చకులు రాము స్వామి వేదమంత్రాలనడుమ వైభవంగా నిర్వహించారు. భక్తులు నేత్రానందంగ స్వామివార్ల అభిషేకాలను దర్శించుకోని పూజాకార్య క్రమాలలో పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించి స్వామి వార్ల కృపా కటాక్షలు పొందారు.ఈ సందర్భంగా ఆల య కమిటీ ప్రదాన కార్యదర్శి మాట్లాడుతూ వారం లో ప్రతి మంగళవారం శ్రీ సుబ్రమణ్యం స్వామికి మరియు శ్రీ అంజనేయ స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు, బుధ వారం శ్రీ అయ్యప్ప స్వామికి, శ్రీగణపతికి అభిషేకాలు, పూజలు, శుక్రవారం శ్రీ ఆదిలక్ష్మీఅమ్మవారికి అభిషేకాలు పూజలు,శనివారం శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు కి అభిషేకాలు, పూజలు ప్రతివారంలో 4 రోజులు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతి శనివారం మధ్యాహ్నం ప్రముఖ పారిశ్రామికవేత్త మండల అభివృద్ధి కి సేవలందించే రాపూరు మండల స్థానికులు బండి వేణుగోపాల్ రెడ్డి అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

పవర్ స్టార్ జన్మదినానికి పల్లె కదిలింది!

పార్టీలకతీతంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నడింపల్లిలో అంబరాన్ని అంటినసంబరం

విశాలాంధ్ర- కావలి : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆ గ్రామ ప్రజలకు ఆరాధ్య దైవం. పార్టీలకతీతంగా ఆయనంటే గ్రామస్తులు ప్రాణమిస్తారు. పవర్ స్టార్ జన్మదినం ఆ గ్రామస్తులకు పండుగ రోజు. పవర్ స్టార్‌ను గుండెల్లో పెట్టుకొని ఆరాధించే ఆ గ్రామస్తులు ఎవరంటారా కావలి మండలం నడింపల్లి గ్రామస్తులు. ఆ ఊరు ఊరు డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులే. నేపద్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి నడింపల్లిలో భారీ ఎత్తున నిర్వహించారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు ఊరువాడ కదలి వచ్చింది. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో గ్రామస్తులంతా ఒకచోట చేరి పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ కట్ చేశారు. గ్రామస్తులు శీలం శ్రీనివాసులు, అళహరి వెంకట్రావు, ఆనాల నగేష్, ఓగిరాల సుధాకర్, ఓగిరాల రాంబాబు, ధనుష్ తదితరుల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంబరాన్ని తాకాయి. పల్లె పల్లె కదిలి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం విశేషం.

పంచాయతీ ఆక్రమణ స్థలాలలో పందుల పెంపకం దారులు ఖాళీ చేయాలి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి పట్టణంలో పంచాయతీ ఆక్రమణ స్థలాల్లో నివసిస్తున్న పందుల పెంపకం దారులకు నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి స్థలాలు ఖాళీ చేయాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది తో కలిసి ఇళ్ళ స్థలాలు కేటాయించారా .లేదా అనే సమాచారాన్ని సేకరించారు.తదుపరి ఆక్రమణదారుల అవగాహన కల్పించి స్థలాలు త్వరితగతిన ఖాళీ చేయాలని కోరారు. ఇళ్ళ స్థలాలు లేని వారికి తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది,సచివాలయం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లిమడుగులో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-బిట్రగుంట: మహిళాశిశుసంక్షేమశాఖ కావలి ప్రాజెక్టుపరిధిలోని బోగోలు మండలంఅల్లిమడుగులో మంగళవారం సెక్టారు పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి ఆధ్వర్యంలో పోషకాహారమాసో త్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాలమేరకు కావలిప్రాజెక్టు అధికారులు సౌజన్య శారద సూచనల మేరకు నెల రోజులపాటు మండలంలోని అన్ని అంగనవాడి కేంద్రాలలోపోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులు బాలింతలనుద్దేశించి మాట్లాడుతూ మన పరిసరాలలో దొరికే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వలన రక్తహీనతను అరికట్టడంతో పాటు హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందన్నారు. గర్భవతులు ఐరన్ ఎక్కువగా లభించే మునగాకూర గోంగూర వంటి ఆకుకూరలు బెల్లం రాగి వేరుశెనగ వంటి చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా తరహా చర్యలు బుచ్చిలో చూడాల్సిందేనా

సమరమా...!సామరస్యమా...!!

ఆక్రమించుకున్న స్థలాన్ని ఖాళీ చేయాలి

కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి నగర పంచాయతీ పరిధిలోని ఆక్రమణ స్థలాలన్నీ ఖాళీ చేయాలని నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆక్రమణ దారులను కోరారు.నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలన్నీ ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినవారు తక్షణమే వాటిని ఖాళీ చేయాలని ప్రభుత్వమే ఆ నిర్మాణాలను కూల్చివేసి భూములు స్వాధీనం చేసుకుంటుందని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలన్నీ స్థలాన్ని ఖాళీ చేయని పక్షంలో అధికారుల ఆధ్వర్యంలో ఖాళీ చేయించాల్సి

వస్తుందన్నారు.ఇప్పటికే గత ప్రభుత్వంలో ఆక్రమణదారులు అందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు నిర్మాణాలు కేటాయించారని అయిన వారు స్థలాలు ఖాళీ చేయకపోవడం గమనార్హం అన్నారు.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ కూడా ఆక్రమణ స్థలాలపై ఘాటైన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే ఆంధ్రప్రదేశ్ లో ఆక్రమణ స్థలాలపై హైడ్రా తరహ చర్యలు చూడాల్సివస్తుందని చెప్పిన సంగతి గమనించాల్సిన అవసరం ఉందని గుర్తుకు చేసారు.

వినాయక చవితికి సూచనలు పాటించండి

:కావలి వన్‌టౌన్ సిఐ సయ్యద్ ఫిరోజ్

విశాలాంధ్ర -కావలి : వినాయక చవితి సందర్భంగా వినాయకుని విగ్రహం పెట్టాలి అనుకునేవారు పోలీస్ వారి పర్మిషన్ కొరకు క్రింద తెలిపిన లింక్ ద్వారా ఆన్లైన్ ఓపెన్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవలెను.https://ganeshutsav.net/సదరు దరఖాస్తు చేసిన వారికి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పేమెంట్ కు సంబంధించి మీరు ఎంత చలాన కట్టాలో వారి రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కు పేమెంట్ ఐడీ వస్తుంది.ఐడీతో మీసేవ కు వెళ్ళి పేమెంట్ చెల్లించిన తర్వాత పోలీస్ వారు మీ పర్మిషన్ ని అప్రూవ్ చేయడం జరుగుతుంది. అప్రూవ్ అయిన తర్వాత పోలీస్ అప్రూవ్ చేసిన పోలీస్ పర్మిషన్‌ను విగ్రహ కమిటీ వారు తమ వద్ద వుంచుకొన వలెను.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొనే వారికి తగు సమాచార నిమిత్తం తెలియజేశారు.

విద్యా కార్యక్రమాల అమలపై శిక్షణ...

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులు,వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లకు పాఠశాలలోని టాయిలెట్ల నిర్వహణ,పరిశుభ్రత మరియు వారి విధులు,బాధ్యతలు తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి-1 జ్యోతి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు,వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎస్.ఎం.సీ చైర్మన్లు,వైస్ చైర్మన్ లు,సభ్యులు అందరూ సమన్వయంతో పనిచేసి విద్యా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి 2 ధనలక్ష్మి మాట్లాడుతూ సోమ, గురువారాల్లో వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు,బుధ,శుక్రవారాలలో ఎస్ఎంసి సభ్యులు టాయిలెట్లు ఫోటోలు తీసి అప్లోడ్ చేసే బాధ్యతను తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మండల రిసోర్స్ పర్సన్ రాజేంద్ర కుమార్ పాఠశాల యాజమాన్య కమిటీ బాధ్యతలు,వారు నిర్వర్తించాల్సిన విధులు,టాయిలెట్లు,మధ్యాహ్న భోజన పథక నిర్వహణ తదితర అంశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్.డి మస్తాన్ ఖాన్,మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఎస్ఎంసి చైర్మన్లు,సీఎం ఆర్టీలు,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైయక్తిక భద్రతే సామాజిక భద్రతకు నాంది

కందుకూరు సిఐ కె .వెంకటేశ్వరరావు వెల్లడి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సమాజంలో వైయక్తిక భద్రత సామాజిక భద్రతకు నాంది పలుకుతుందని ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రతపై పరిపూర్ణమైన దృష్టి సారించాలని దానివల్ల దొంగతనాలు భారి నుండి తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని కందుకూరు సిఐ. కె. వెంకటేశ్వరరావు అన్నారు .సోమవారం సాయం త్రం ఆయన పాత్రికేయుల పరిచయ కార్యక్రమంలో మాట్లా డుతూ ,సైబర్ నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించే విధానాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు తారస పడినప్పుడు వారి గురించి వెను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల పెను ముప్పుతప్పుతుందని సీఐ తెలిపారు. పట్టణంలో గంజాయి విక్ర యాలపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై కూడా శీఘ్రంగా దృష్టి సారిస్తామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు మోడిఫైడ్ సైలెన్సర్లను వినియోగించడం వల్ల ప్రజలకు రణగొణ ధ్వనులతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. రౌడీషీటర్లకు ప్రతి ఆదివారం కౌన్సిలింగ్ ఇస్తున్నామని వారి వైఖరిలో మార్పు రాకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన చెప్పారు. కందుకూరు పట్టణంలో శాంతియుతమైన వాతావరణం కొరకు తమ వంతు కృషి చేస్తామని, దీనికి పట్టణ పౌరులు కూడా సహకరించాలన్నారు. దుకాణదారులు, స్థితి మంతులు కచ్చితంగా సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

జనసేన పార్టీని బలోపేతం చేస్తా : డాక్టర్ శ్రీ హర్ష

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నియోజకవర్గ నాయకులు డాక్టర్ శ్రీహర్ష పేర్కొన్నారు మంగళవారం సీతారాంపురం మండల పరిధిలోని బిట్ 2 సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తో మాట్లాడి పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు ఎనిమిది మండలాల్లోని జనసేన పార్టీ నాయకు కార్యకర్తలతో మమేకమై పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనుశ్రీ రిటైర్డ్ సిటిఓ వెంకటరత్నం డాక్టర్ ఆనంద్ కన్నా చెన్నయ్య గురవయ్య విజయ్ సునీల్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు కష్టం వస్తే ఆదుకునేందుకు చంద్రబాబు ముందుంటారు

విశాలాంధ్ర-కొండాపురం : ప్రజలకు కష్టం వస్తే ఆదుకునేందుకు ముందుంటారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆనీ అధికారంలో ఉన్న ప్రతిపక్షమైన నిద్రాహారాలు లేకుండా విపత్తులను ఎదిరించి జనం కోసం పనిచేయడం ఆయన నైజం అని ఆదిమూర్తిపురం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమ్మి మాల్యాద్రి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిన్న ఉదయం నుంచి... వరద సహాయక చర్యలు పై అధికారులతో సమావేశాలు, రివ్యూలు, భద్రత ఏర్పాట్లు చూస్తూ...అటు కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు.... ఇలా అయనకి క్షణం తీరిక లేదు...వరద ప్రభావితం ప్రాంతాల్లో ఉన్నాడు. ప్రజలు మధ్యలో ఉన్నాడు...కారణం కేవలం బాధ్యత... తనని నమ్ముకున్న ప్రజలకు భరోసా కోసం క్లిష్ట పరిస్థితి ఎదురు అయినా ప్రతిసారి అయన ఉన్నాడు అనే నమ్మకం...చుట్టు చీకటి ఉన్న వెలిగే కిరణం అతనే ఇక్కడ అభినందనలు తెలుపవలసింది కేవలం ముఖ్యమంత్రికి మాత్రమే కాదు? చంద్రబాబు నాయుడు తో పాటు వందలాది మంది అధికారులకు, కింది స్థాయి ఉద్యోగస్తులకి, కార్యాలయ సిబ్బందికి,...చంద్రబాబు నాయుడును కంటికి రెప్పలా చూసుకొనే భద్రత సిబ్బందికి , వందలాది పోలీసులకి, మున్సిపల్ సిబ్బంది కి, ముఖ్యమంత్రి బాగోగులు చూసుకొనే %ూూ, ూూ, జూూ%, అటెండర్ ఇలా.. ఎందరో అధికారులు వారి వారి కుటుంబాలు వదిలి...ముఖ్యమంత్రి తో కలిసి అడుగు అడుగున క్షణం క్షణం బాధితులకు భరోసా ఇస్తున్న అధికారులకు, వారికీ డైరెక్ట్ గా ఇండైరెక్ట్ గా తమ తమ స్థాయి లో సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరు నా బాధితులు తరపున పాదాభివందనంముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి మీరు చేసిన సేవలు అమోఘం అద్భుతం అనిర్వచనీయంవరద సహాయక చర్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున పాదాభివందనం.

కరుణామయి విద్యార్థులకు బ్యాగ్‌లు, యూనిఫారం,షూస్, డైరీ,బెల్ట్‌లు వితరణ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని శ్రీ కరుణామయి విద్యాలయంలో ని విద్యార్థులకు మంగళవారం శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ విజయ భరత్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, యూని ఫారం, షూలు,బెల్ట్‌లు,డైరీలు ఉచితంగా అందజేసారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య తెలిపారు.ఈ సందర్భంగా మాతృదేవి విశ్వశాంతి ట్రస్ట్ మేనే జింగ్ భరత్ మాట్లాడుతూ శ్రీ విజయేశ్వరి దేవి పేద విద్యార్థుల కొరకు పాఠశాలలు స్థాపించి ఉచితంగా విద్యాబోధన,ఉచిత వ్యాను సౌక ర్యంతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫారం అవసరమైనవి అందిస్తున్నామని, విద్యార్థులు క్రమ శిక్షణ,పెద్దల పట్ల గౌరవంతో బాగా చదువుకోని ఉన్నత శిఖరాలను చెరుకోవాలని కోరారు. ప్రదానోపాధ్యాయులు శంకరయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 400 మంది విద్యా ర్థులకు కావలసిన అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి అన్ని తరగతుల విద్యార్థులకు కొత్త అడ్మిషన్ల కొరకు ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి మాత్రమే విద్యాలయంలో అడ్మిషన్లు జరుగుతుందని తల్లిదండ్రులకు తెలియజేసారు.ఈకార్యక్రమంలో డివోటిస్ ఉషా, ఉమ బెంగుళూరు వారు, ప్రిన్సిపాల్ వేంకట్రాయుడు, ఉపాధ్యాయిని, ఉపాద్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ శివ కల్పన

విశాలాంధ్ర-ఉదయగిరి : ప్రస్తుత సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గండిపాలెం వైద్యాధికారిని డాక్టర్ శివ కల్పన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యాక్సిన్ రూమ్‌లో ఆశ డే సందర్భంగా ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్లో ప్రభలే డయేరియా,టైఫాయిడ్,,కామెర్లు అతిసార, దోమ కాటు ద్వారా వ్యాపించే మలేరియా,డెంగ్యూ, చికెన్ గన్యా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆశా కార్యకర్తలు ప్రతిరోజు లార్వా జ్వరం కేసుల సర్వే నిర్వహించి జ్వరం కేసులను గుర్తించిన వెంటనే వారి వివరాలను ఏఎన్ఎం మగ ఆరోగ్య సహాయకులకు తెలియజేయాలన్నారు.ఆశా కార్యకర్తలు వారికి కేటాయించిన ఆన్లైన్ యాపులు ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలియజేశారు. ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే పోషకాహార వారోత్సవాలలో భాగంగా ప్రతి గర్భవతి,బాలింత, కౌమార బాలికలకు పోషకాహార ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈనెల 17వ తేదీ నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో బాల,బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ సి.హెచ్ శివకుమారి,ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య, ఉదయగిరి సబ్ యూనిట్అధికారి ఎస్.జి.నౌషద్ బాబు టీబి ఆర్గనైజింగ్ సూపర్వైజర్ బి.వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు వై .చెన్నయ్య, టి.అంకమ్మ పాల్గొన్నారు.

17న ఏపిఈజేయూ జిల్లా నూతన కమిటి ఎన్నికలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపి ఈజేయూ) నూతన కమిటీ ఎన్నికలు ఈనెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు, ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉడతా రామకృష్ణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కమిటీ ఎన్నికల రోజునే, యూనియన్ జిల్లా 4వ మహాసభ స్థానిక శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి (టౌన్ హాల్) ఏసీ సమావేశ మందిరంలో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. తమ యూనియన్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి, రాష్ట్ర కోకన్వీనర్ గట్టుపల్లి శివకుమార్‌ల ఆదేశాల మేరకు ఈ మహాసభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యూనియన్‌లో చేరదలిచిన వాళ్ళు మహాసభకు, ముందుగా నిర్వహించు సభ్యత్వ నమోదులో పాల్గొని, సభ్యత్వాలు పొందాలని కోరారు. అనంతరం నిర్వహించనున్న మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోకన్వీనర్ గట్టుపల్లి శివకుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వెలసిరి కుమార్, రాష్ట్ర నేతలు పిజే రమేష్ రెడ్డి, జావిద్, జిల్లా నాయకులు సరళమ్మ, వరప్రసాద్, రిజ్వాన్, ఉదయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ర్యాలీ

విశాలాంధ్ర -ముత్తుకూరు :ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు అనేక హామీలను ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం తగదని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన అనంత పత్రాన్ని తాసిల్దార్ బాలకృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కుమారి నందయ్య, మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, 50 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని, నిత్యవసర వస్తువులు తగ్గిస్తామని, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్య కార్యతర ప్యాకేజీ మిగిలిన మొత్తాన్ని కూడా ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు అయితే అధికారంలోకి వచ్చి సుమారు 100 రోజులు అవుతున్న నేటికీ పై డిమాండ్లను ఒక్క దాన్ని కూడా నెరవేర్చలేదని తక్షణం వాటిని ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు సిక్స్ గ్యారెంటీల పేరుతో చంద్రబాబు ఇచ్చిన హామీలను కూడా తక్షణం అమలు చేయాలని కోర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు కాకి వెంకట శేషయ్య, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, ముజీబ్ భాష పాల్గొన్నారు.

జనసేనలోకి సీనియర్ నాయకులు పిచ్చయ్య ?

విశాలాంధ్ర -మనుబోలు :మనుబోలు మండలం కాగితాల పూర్ గ్రామ సీనియర్ నాయకుడు జనసేన కార్యక్రమాలకు హాజరవుతున్నారు ఎన్నికలు ముందు ఆయన వైసీపీలో ఉండి పలువురికి వైసిపి కండువాలు కాకాని చేతులు మీదుగా కప్పించారు.కాగితాల పూర్‌లో వైసీపీలో చురుగ్గా పనిచేయడంతో పెద్ద మెజార్టీ వస్తుందని అందరూ అనుకున్నారు, కానీ టిడిపికి మెజార్టీ వచ్చింది. ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ఆయన జనసేన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో చురుగ్గా పాల్గొని మొక్కలు నాటారు.ఈ నేపథ్యంలో సీనియర్ నాయకుడు పిచ్చయ్య పార్టీ మారడంతో మండల వ్యాప్తంగా చర్చ నీయాంశమైంది. మంత్రి నారాయణ మాజీమంత్రి ఆదాల అనుచరుడిగా పేరున్న పిచ్చయ్య జనసేనలో చేరి మండల అధ్యక్షుని పదవి ఆశిస్తున్నట్టు రాజకీయ వర్గాల భోగట్ట. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా గ్రామాల్లో సత్తా చాటేందుకు పిచ్చయ్య సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.

పౌష్టికాహారంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు: పౌష్టికాహారం తోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉన్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ తెలిపారు. మంగళవారం ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ముత్తుకూరు మండలం దొరువుల పాలెం పంచాయతీ మిట్టపాలెం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల వారి పిల్లలు ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఆకుకూరలు, కాయకూరలు అధికంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల వర్కర్లు కోటమ్మ, సువర్ణ, మేరీ నిర్మల, ఆశ వర్కర్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతాలలో ప్రస్తుత వాతావరణ దృష్ట్యా దోమల బెడద ఎక్కువగా ఉందని వాటిని అరికట్టేందుకు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సోమవారం స్థానిక మున్సి పల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి బి .సురేష్ బాబు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తుల స్థలాలలో నిర్మాణాలు చేపట్టకుండా వదిలేయడంతో పిచ్చి చెట్లు మొలిచి విష పురుగులు, విష సర్పాలు తిరుగుతున్నాయని వాటి వల్ల చుట్టుపక్కల ఉండే ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని వాటిని తొలగించాలని కోరారు. పారిశుధ్య వలన దోమల వల్ల డెంగ్యూ వ్యాధి, జ్వరాలు వంటి అనారోగ్య సమస్యలు ప్రజలకు వాటిల్లకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆయనతోపాటు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్ ఉన్నారు.

ప్రమాద మృతునికి "పిడికిటి" సహాయం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇందూరి సాయి మృతదేహాన్ని సందర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.15000 ఇచ్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు మానవతా దృక్పథంతో ఈ సహాయం చేయడాన్ని పలువురు ప్రశంసించారు.

పోలినేనిపాలెంలో సర్పంచ్ ఆధ్వర్యంలో క్లోరినేషన్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలో గత వారం నుంచి వర్షాలు ముమ్మరంగా కురుస్తున్నాయి. వర్షాలు నుండి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయి. దీంతో ముందు జాగ్రత్తగా పోలినేని పాలెం గ్రామపంచాయతీలో సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి సుబ్బారావు ఆధ్వర్యంలో క్లోరినేషన్ చేశారు. పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేశారు. పారిశుధ్య పనులపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

గోనుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ్ మహన్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సెప్టెం బర్ 1నుండి 30 తేది వరకు ప్రతి అంగ న్వాడి కేంద్రాలలో పోషణ్ మహన్, పోషణ్ భి పడావ్ భి కార్యక్రమం జరుగునని అందులో బాగంగా గోను పల్లి సెక్టార్‌లోని గోనుపల్లి 1 అంగ న్వాడి కేంద్రంలో సిడిపిఓ సునంద పర్వేక్షణలో సూపర్ వైజర్ రాజ్యా లక్షి అద్వార్యాన తల్లులకు,కిశోరి బాలికలకు బేటి బచావ్,భేటి పడ వు పై పిల్లల చదువు గురించి, పౌష్టి కాహారం గురించి అవగాహన కల్పించారు.

బోగోలు నుండి బయలు దేరిన వరద సహాయక బృందం

విశాలాంధ్ర -బిట్ర గుంట: ప్రకృతి వైపరీ త్యంతో గతమూడు రోజులుగా విజయ వాడలోవరద నీరు విలయతాండవంచేసి జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్న విషయంతెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు వరద తాకిడిప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టేందుకు మంగళవారం బోగోలునుండి విజయవాడకు బయలుదేరిన సహాయకబృందం వాహనానికి మండలపరిషత్ అభివృద్ధిఅధికారి వెంకటసుబ్బారావు పచ్చజెండా ఊపి సాగనంపారు. విశ్వనాథరావుపేట పంచాయితీ కార్యదర్శి మహబూబ్ బాషా ఆధ్వర్యంలోని సహాయక బృందంలో బోగోలుపంచాయితీకి చెందిన మహేష్, జీవయ్య, జువ్వలదిన్నె నుండిఏడుకొండలు, చెన్నారాయునిపాలెం కిష్టయ్య సభ్యులుగా ఉన్నట్లు మండల విస్తరణాధికారి అబ్దుల్ జహీర్ తెలిపాడు వరద తాకిడి ప్రాంతాలలో వీరు సహాయక చర్యలు చేపట్టనున్నారు.

ఎస్‌ఎంసి సభ్యులను బాత్ రూముల ఫోటోలు తీయమనడం సమంజసం కాదు- బిటిఏ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ మండలంలోని పాత వెల్లంటి, అమంచర్ల , పొట్టేపాలెం, దేవరపాలెం కాంప్లెక్సురిధిలోనిపాఠశాలల్లో బి టి ఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగారాష్ట్రవ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గౌరవప్రదంగా ఎన్నుకున్నటువంటి ఎస్ఎంసి సభ్యుల చేత బాత్రూంలో ఫోటోలు తీయమని చెప్పడం వారినిఅవమానించడమే అవుతుందని,కాబట్టి ఇట్లాంటి నిర్ణయాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.దీనికి బదులుగా ఆయాలకే ఫోటోలు తీసే కార్యక్రమం అప్పజెప్పితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.బిటిఏ జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పదేపదే 117 జీవోను రద్దు చేస్తామని ప్రకటించిన మంత్రి ఇప్పుడు ఆఊసేఎత్తకపోవడంఉపాధ్యాయ లోకాన్ని వంచిచడమేనని దుయ్యబట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు ఐఎఫ్పి ప్యానల్స్ అందించి గుణాత్మక విద్యనందించేందుకు ప్రభుత్వంకృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనీఫ్ బాబు, సంపత్, ఖాజా రహంతుల్లా, హరి, రవి,హరి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత మున్సిపల్ కార్యాలయానికి..నయా హంగులు

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ,కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి చొరవతో సాధ్యం

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి నగరపంచాయితీ పాత కార్యాలయం అంటే దాదాపు అం దరు మర్చిపోయే పరిస్థితిలో ఉం డేది. బెస్మెంట్ వరకు నిర్మాణ పను లు జరిగినప్పటికీ అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యంతో వారి ఒత్తిళ్లతో అప్పటి కమిషనర్లు అటు తట్టు చూసిన పాపం లేదు.మున్సిపల్ ప్రాంగణం అసలు ఉందా ఎక్కడ ఉంది అనే పరిస్థితిముళ్లపొదల్లో చిక్కుకపోయింది.అయితే ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో ఇటీవల సాధారణ బదిలీల్లో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆ ప్రాంగణం పరిశుభ్ర పరిచి ముళ్ల పొదలు తొలగించి, విద్యుత్ లైట్లు, బెంచీలు అమర్చి మున్సిపల్ పాత కార్యాలయానికి హంగులు తీసుకొచ్చారు.దింతో నగరప్రజలు నగర కార్యాలయానికి ఇంత స్థలముందా అంటూ అవక్కావుతున్నారు.ఈ సందర్భంగా నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ త్వర లోనే నగరపంచాయితీ కార్యాలయ భవన నిర్మాణాలు చేపట్టనట్లు తెలిపారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతోనే పాత మున్సిపల్ భావన పునః నిర్మాణ పనులకు పూనుకోవడం జరుగుతుంది అని అన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో ప్రారంభ పనుల నిర్వహిస్తామన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ, రుక్మిణి అమ్మవార్లకు పూజలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలలో భాగంగా స్థానిక కామాటి వీధిలోని శ్రీ సంతాన బాలగోపాలకృష్ణ మందిరంలో శ్రీకృష్ణులు, రుక్మిణి అమ్మవార్లకు నిర్వహించిన అలంకరణ భక్తులు కనులారా వీక్షించారు. నెల్లూరుజిల్లా అగ్నికులక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చమ్మండి రాము, తిరువత్తూరు శివశంకర్ లు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సాంస్కృతిక పాటకచేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో సంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తూ పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్‌ను పక్కాగా అమలుచేయాలి : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: జిల్లాలో 2024-2025 ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేసేందుకు ఆయా శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్అధికారులను ఆదేశించారు.మంగళ వారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమా వేశ మందిరంలో ట్రైబల్ వెల్ఫేర్ సబ్‌ప్లాన్ అమలుకు శాఖలవారీగా పొందుపరచాల్సిన నివేదికపై కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎస్‌టీల పరిపుష్టి కోసంప్రభుత్వమార్గదర్శకాల మేరకు ఆయా శాఖల్లో కేటాయింపులు చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారాఎస్టీలకుప్రయోజనాలుసమకూర్చడం,ఎస్‌టిల హెబి టేషన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ఎస్‌టిల ఆర్థిక బలోపేతానికిచర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు, తాగు నీరు, విద్య, ఉపాధి కల్పన మొదల్కైన అంశాలపై దృష్టిపెట్టాల న్నారు. ప్రధానంగా డ్వామా,డిఆర్‌డిఎ,ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్, ఆర్ అండ్ బి, పశు సంవర్ధక, వ్యవసాయ, ఉద్యానవనశాఖ, ఐసిడిఎస్ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల్లో ఎస్టీలకు అధికంగా ప్రయోజనం కల్పించేలా సబ్‌ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. ఆయా శాఖల్లో కేటాయింపులతో పాటు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ద్వారా మంజూరు చేసిన కేటాయింపులతో ఎస్టీల ఆర్థిక స్వావలం బనకు కృషి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచిం చారు. మూడు రోజుల్లో ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్ కు సంబంధించిన కేటాయింపుల నివేదికను తయారుచేసి ఐటీడీఏ అధికారులకు అందించాలని అధికా రులను ఆదేశించారు. ఈ సమా వేశంలో ఐటిడిఎ పివో పరిమళ, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిఆర్‌డిఎ,డ్వామా, ఐసి డిఎస్, హౌసింగ్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, శ్రీనివా సులు, దయాకర్, రవీంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖాధికారిసుబ్బారెడ్డి,డిఎంఅండ్‌హెచ్‌వో పెంచ లయ్య, ఆర్‌అండ్‌బి, విద్యుత్‌శాఖల ఎస్ఈలు గంగాధర్, విజయన్, సిపివో రాజు, డీఈవో రామారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి,తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద సహాయక చర్యల్లో కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : బాధితుల హృదయ వేదన అర్ధం చేసుకుం టూ.... ఇబ్బందులు తెలుసు కుంటూ.... ఊర డిస్తూ....సహాయ కార్య క్రమాలపై ఆరా తీస్తూ...తక్షణ ఉపశమన చర్యలపై బాధితుల నుంచి సూచనలు స్వీకరిస్తూ...స్థానిక నాయకులు , అధికారులతో కలిసి బెజవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తున్న నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎక్కడ కావలి... ఎక్కడ విజయవాడ...విపత్తు గురించి తెలిసిన వెంటనే హుటాహుటిన తరలి వెళ్లి ఒక శాసన సభ్యునిగా మానవీయ కోణంలో సేవలందిస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బాధిత ప్రజలతో మమేకమై సమస్యల లోతుల్లోకి వెళ్లి నిల్వ ఉన్న వరద నీటి తొలగింపుకు ఉన్న అవకాశాలు, వైద్య సహాయాలపైన స్థానిక అధికా రులకు సూచనలిస్తూ పరిష్కారాలపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే ముంపు శాశ్వత పరిష్కారాలపై స్థానికుల అభ్యర్థనలను సి.ఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని హామీ ఏడు దశాబ్దాల చరిత్రలో మునుపెన్నడూ కృష్ణమ్మ ఇంతటి ఉగ్రరూపాన్ని చూడలేదంటూ బాధితుల వెల్లడి ఇంతటి విపత్కర స్థితిలోనూ ప్రభుత్వ సహాయక చర్యలపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

జగన్మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గుంటూరు జిల్లాతాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయఅధ్యక్షులుమాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డినివైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డితో చంద్రశేఖర్ రెడ్డి పలు అంశాలపై చర్చించారు.

విద్యుత్ భవన్‌లో వనమహోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ముఖ్య మంత్రినారాచంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలో చనల మేరకు వన మహోత్సవంలో భాగంగా మంగళవారం విద్యుత్ భవన్ ఆవ రణలో సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయన్ చెట్లునాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వనమహెూత్సవాన్ని విద్యుత్ భవన్లో ఘనంగా నిర్వహించామని తెలిపారు. అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని, సుజలం,శుఫలాం, మలయజశీతలం, సస్య శ్యామలం అన్న మాటను వివరిస్తూ భరతమాతకు, తెలుగు తల్లికి నమస్కారంచేసిన వారమవు తామన్నారు.వాతావరణంలో సమ తుల్యం లేనప్పుడు ఏకైక మార్గం మొక్కలు నాటడం అని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్య తగా సంరక్షించాలని చెప్పారు. అమ్మ పేరుతో మొక్కలు నాటు తున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్లో మొక్కలు నాటాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు తెలిపా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి, రమేష్ చౌదరి, నరేంద్ర రెడ్డి, బెనర్జీ.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నం ˊసింహ రావు, అల్తాఫ్, ట్రేడ్ యూనియన్, అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని సీపీఐ పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సెప్టెంబర్ 1 నుండి 6 వరకు సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాల్లో సంబం ధించి స్థానిక సిపిఐ కార్యాలయంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలను తగ్గించాలని జాతీయ సమితి పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని దీని ముఖ్య ఉద్దేశం పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలని. ధరలు స్థిరీకరణకు బడ్జెట్లో తగు నిధులు కేటా యించి సక్రమంగా వినియోగించాలి. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలి, ప్రజా పంపిణీ వ్యవస్థ ను ప్రతిష్టపరిచి కేరళ తరహాలో నిత్యవసర వస్తువులను సబ్సిడీ రేట్లకే చౌక డిపోల ద్వారా అందించాలి. ఆహార భద్రత చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించాలి. రేషన్ కార్డుల దారులకు ఈ కేవైసీ ప్రక్రియ సులభతరం చేసి సరైన ఏర్పాటు చేయాలి. జనాభా గణన నిర్వహించాలి. అనే డిమాండ్తో సెప్టెంబర్ 1 నుండి ఆరో తేదీ వరకు దేశవ్యాప్తంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గా కార్య దర్శి వై ఆనంద్ మోహన్, సిపిఐ నాయకులు ఎం లక్ష్మీనారాయణ, బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి : సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-నెల్లూరు: దేశంలో మోదీ సర్కార్ అధికారం చేపట్టిన నాటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు అంతేలేదని నిత్యావసర ధరలు అదుపు చేయాలని సిపిఐ జాతీయ సమితి పిలుపులో బాగంగా కలిగిరి మండల కేంద్రమైన కొండా పురం రోడ్డు సెంటర్ మంగళవారం సిపిఐ ఆద్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సినీయర్ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందన్నారు. ఇతర అన్నీ వర్గాల ప్రజలకు తీరని బారంగా మారిందని అదిక ధరల భారంతో సామాన్య మద్యతరగతి ప్రజలకు మ్డుడు ప్టుటల తిండి తినలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మోడీ పాలనలో పేదరికం పెరిగిపోయిందని, అదికారంలోకి వచ్చిన నాటి నుండి మహి ళలకు కనీస భద్రత కరువైందన్నారు. దేశంలో అత్యచారాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. రైతులు గిట్టుబాటు ధరలు నాణ్యామైన విత్తనాలుఎరువులు సకాలంలో అందించాలని అన్నదాతలు ఎడాదిపాటు డిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేసిన మోడీ సర్కార్ పట్టించుకోలేదన్నారు. దేశంలో దళారి వ్యవస్థ రాజ్యమేలుతుందన్నారు. పెట్రోల్ డిజల్ నిత్యావసర వస్తువుల దరలుతగ్గించకపోతే ఉద్యమాన్ని ఉదృతం

చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి ఆనంద్, సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు, గోసాల రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.